# S.S.C. PUBLIC EXAMINATIONS - 2024
# GENERAL SCIENCE - PAPER-II (Biological Science)
# MODEL PAPER

**Time : 2 గం.** **(Telugu Version)** **Max. Marks : 50**


**సూచనలు :**
1. ఈ ప్రశ్నాపత్రంలో 4 విభాగాలు మరియు 17 ప్రశ్నలు ఉండును.
2. III వ విభాగం నందు కేవలం 12వ ప్రశ్నకు మాత్రమే, మరియు IV వ విభాగం నందు గల అన్ని ప్రశ్నలకు అంతర్గత ఎంపిక కలదు.
3. 2 గంటల సమయంలో, 15 నిమిషముల సమయం ప్రశ్నాపత్రం చదువుటకై కేటాయింపబడినది.
4. అన్ని సమాధానములు మీకివ్వబడిన సమాధాన పత్రంలోనే రాయవలెను.
5. అన్ని సమాధానములు స్పష్టంగాను, శుభ్రంగాను రాయవలెను.

## Section - I

**సూచనలు :** 1. అన్ని ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము. **6 × 1 = 6 M**
2. ప్రతి ప్రశ్నకు 1 మార్కు.

**1.** ఎంజైమ్‌లు లేని జీర్ణరసం ఏది ?

**2.** క్రింది పటములోని చలనమును గుర్తించుము.



**3.** **మెండల్ ఏకసంకర సంకరణంలోని దృశ్యరూప నిష్పత్తి :**

A) 3:1 B) 1:2:1 C) 9:3:3:1

**4.** పంట ఉత్పత్తిని పెంచుటకు పర్యావరణ స్నేహపూర్వక పద్ధతిని సూచించండి.

**5.**

| వరుస సంఖ్య | ద్వితీయ జీవక్రియోత్పన్నం | ఉదాహరణ | ఉపయోగాలు |
|---|---|---|---|
| 1 | టానిన్ | తుమ్మ | తోళ్ళను పదును చేయడం |
| 2 | రెసిన్ | పైనస్ | వార్నిష్‌ల తయారీ |

a) వార్నిష్ తయారీలో ఉపయోగించే ద్వితీయ జీవక్రియోత్పన్నం ఏది ?

**6.** భూమిపై శిలాజ ఇంధనాలు పూర్తిగా అంతరించిపోతే ఏమి జరుగుతుందో ఊహించండి.

## Section - II

**సూచనలు :** 1. క్రింది ప్రశ్నలన్నింటికి సమాధానములు వ్రాయుము. **4 × 2 = 8 M**

2. ప్రతి ప్రశ్నకు 2 మార్కులు.

---

**7.** బోలస్ మరియు కైమ్ మధ్య భేదాలను వ్రాయుము.

**8.** మూత్రపిండాలు సరిగ్గా పనిచేయకపోతే జరిగే పరిణామాలు ఏవి ?

**9.** **క్రింది పట్టికను పరిశీలించండి :**

| **వరుస సంఖ్య** | **శాఖీయ ప్రత్యుత్పత్తిలో పాల్గొను మొక్క యొక్క భాగము** | **ఉదాహరణ** |
|---|---|---|
| 1 | పత్రము | రణపాల |
| 2 | వేరు | క్యారెట్, ముల్లంగి |

**క్రింది ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.**

a) వేరు ద్వారా శాఖీయప్రత్యుత్పత్తి జరుపు మొక్కకు ఉదాహరణ వ్రాయుము.

b) రణపాలలో శాఖీయప్రత్యుత్పత్తిలో పాల్గొను మొక్క యొక్క భాగము ఏది ?

**10.** దంతాల విధులను గూర్చి దంతవైద్యుని అడుగుటకు రెండు ప్రశ్నలను తయారుచేయండి.

## Section - III

**సూచనలు :** 1. క్రింది ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము. **5 × 4 = 20 M**

2. ప్రతి ప్రశ్నకు 4 మార్కులు.

---

**11.** డెండ్రైట్లు మరియు తంత్రికాక్షము మధ్య భేదాలను వ్రాయుము.

**12.** క్రింది పటములలో ఒక పటము గీచి, భాగాలను వ్రాయండి.

(A) పుష్పం అంతర్నిర్మాణం

**(లేక)**

(B) మూత్రనాళిక నిర్మాణం

**13.** **క్రింది పట్టికను పరిశీలించండి.**

| **వరుస సంఖ్య** | **సమవిభజన దశ** | **జరిగే మార్పులు / చర్యలు** |
|---|---|---|
| 1. | ప్రథమ దశ | క్రోమోసోమ్‌లు ఏర్పడతాయి. |
| 2. | మధ్యస్థ దశ | క్రోమోసోమ్‌లు కండె ఫలకం దగ్గరకు చేరతాయి. |
| 3. | చలన దశ | క్రోమాటిడ్‌లు ధ్రువాలవైపుకు లాగబడతాయి. |
| 4. | అంత్య దశ | రెండు కణాలు ఏర్పడతాయి. |

**క్రింది ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.**

1. కండెఫలకం ఏర్పడు దశ ఏది ?
2. అంత్య దశలో ఏమి జరుగుతుంది ?
3. సమవిభజనలోని మొదటి దశ ఏది ?
4. చలన దశలో ధ్రువాలవైపుకు ఏమి లాగబడతాయి ?

**14.** జైవిక నియంత్రణ అనగానేమి ? దీని వలన మనకు కలుగు ప్రయోజనాలు ఏవి ?

**15.** జీవవైవిధ్య సంరక్షణను గూర్చి నినాదాలు వ్రాయండి.

## Section - IV

**సూచనలు :** 1. అన్ని ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము. **2 × 8 = 16 M**

2. ప్రతి ప్రశ్నకు 8 మార్కులు.

3. ప్రతి ప్రశ్నకు అంతర్గత ఎంపిక కలదు.

---

**16.** A) మొక్కలలో మూలకేశాలు ద్రవాభిసరణ పద్ధతి ద్వారా నీటిని ఏవిధంగా శోషించుకుంటాయో వివరించండి.

**(లేదా)**

B) మానవులలో లింగనిర్ధారణను వివరించండి.

**17.** A) అవాయు శ్వాసక్రియను గూర్చి తెలుసుకొనుటకు నీవు ఏ ప్రయోగాన్ని నిర్వహిస్తావు ?

**(లేదా)**

B) పత్రాలలో పిండిపదార్థాల ఉనికిని తెలియజేయు ప్రయోగమును వివరించండి.

# బ్లూ ప్రింట్

| | $AS_1$ (6Q) | $AS_2$ (3Q) | $AS_3$ (1Q) | $AS_4$ (3Q) | $AS_5$ (2Q) | $AS_6$ (2Q) | Total (17 Q) |
|---|---|---|---|---|---|---|---|
| 1 మా | 2 | 1 | | 1 | 1 | 1 | 6 మా |
| 2 మా | 1 | 2 | | 1 | | | 8 మా |
| 4 మా | 2 | | | 1 | 1 + 1 | 1 | 20 మా |
| 8 మా | 1 + 1 | | 1 + 1 | | | | 16 మా (2 అంతర్గత ఎంపిక) |
| | 20 మా | 5 మా | 8 మా | 7 మా | 5 మా | 5 మా | 50 మా |

1 + 1 – అంతర్గత ఎంపిక